# క్రొత్త నిబంధన - పరిచయం

క్రొత్త నిబంధన బైబిల్లోని రెండవ భాగం. క్రొత్త నిబంధనలోని ఇరవైయేడు పుస్తకాలు పాత నిబంధనలో (యూదు లేఖనాలు) మొదలైన దేవుని ప్రజల చరిత్రను కొనసాగిస్తాయి. నిబంధన అనే పదం ఒప్పందం అనే అర్థాన్నిచ్చే లాటిన్ పదం నుంచి వచ్చింది. దేవుడు ఇశ్రా యేలీయులతో చేసిన నిబంధన గురించి పాత నిబంధన గ్రంథం ప్రస్తావిస్తుంది. ఈ నిబంధనకు మూలం మోషే ధర్మశాస్త్రం. దేవునికి లోబడుతూ ధర్మశాస్త్రం ప్రకారం జీవించే ప్రజలే దేవుని ప్రజలు. యేసు కాలానికి సుమారు ఆరు వందల సంవత్సరాల పూర్వం యిర్మీయా ప్రవక్త మరో నిబంధన గురించి ప్రకటించాడు. ఈ నిబంధన అంతఃకరణ సంబంధమైన క్రొత్త నిబంధన (యిర్మీయా 31:31-34). క్రొత్త నిబంధన రచయితలు యేసు ద్వారా దేవుడు చేసిన కార్యాన్ని క్రొత్త నిబంధనగా వర్ణించారు (1 కొరింథీ 8:7-13;9:15-17;11:25;12:24-27). ఈ నిబ ంధనకు రాతపూర్వకమైన నియమాలు ఆధారం కాదు గాని దేవుని ఆత్మ ద్వారా కలిగే నూతన జీవమే ఆధారం (2 కొరింథీ 3:6-15; గలతీ 3:10-14).

నాలుగు సువార్తలు (మత్తయి, మార్కు, లూకా, యోహాను) యేసు జీవితాన్ని ఆయన బోధలను వేర్వేరు దృక్పథాలతో వర్ణిస్తాయి. యేసు అనంతరం, వెనువెంటనే తొలి అపోస్తలులు ఆయన సందేశాలను ఎలా ప్రకటించారో అపోస్తలుల కార్యములు వివరిస్తుంది.

క్రొత్త ప్రాంతాల్లో వ్యాపించిన సువార్తను ప్రజలు ఎలా అర్థం చేసుకున్నారో ఆ సువార్తను వారెలా అన్వయించారో క్రొత్త నిబంధనలోని పత్రికలు తెలియజేస్తాయ. తొలి క్రైస్తవుల అనుభవా లను కూడ ఈ పత్రికలు ప్రతిధ్వనిస్తాయి. దేవుడు క్రొత్త భూమిని క్రొత్త ఆకాశాన్ని కలగజేస్తాడనే నిరీక్షణతో క్రొత్త నిబంధనలోని చివరి గ్రంథమైన ప్రకటన ముగుస్తుంది.

క్రొత్త నిబంధనలోని పుస్తకాల రచనాకాలాన్ని నిర్దిష్టంగా చెప్పడం సాధ్యం కాదు. పౌలు రాసిన పత్రికల్లో కొన్ని పత్రికలు క్రొత్త నిబంధనలోని తొలి రచనలని చాలామంది పండితుల అభిప్రాయం. వాస్తవానికి, సువార్తలను, అపోస్తలుల కార్యములు గ్రంథాన్ని తర్వాత రాశారు. బహుశా మార్కు సువార్త తొలి సువార్త కావచ్చు. క్రీ.పూ. 70లో యెరూషలేం పతనం తర్వాత మార్కు సువార్తను రాసి వుండవచ్చు.

యేసు ఆయన శిష్యులు అరమేయ భాషనే మాట్లాడినప్పటికీ, క్రొత్త నిబంధనలోని గ్రంథా లను మొదటగా నాటి వ్యావహారిక భాష అయిన గ్రీకుభాషలో రాశారు. క్రొత్త నిబంధన రచయి తలకు యూదు లేఖనాల గ్రీకు భాషాంతరం సెప్టువజింటు కూడ సుపరిచితమైనదే. క్రొత్త నిబం ధనలో ఉదాహరించిన లేఖనాల్లో చాలా భాగం సెప్టువజింటు లోనివే. క్రొత్త నిబంధన మూలప్ర

తులు దాదాపు యిప్పుడు లేనట్లే. యివి చాలకాలం క్రికతమే శిథిలమై పోయాయి. అయితే, ఈ ప్రతుల నకళ్లు నాటి నుంచి వరకు కొనసాగుతూనే వున్నాయి.

గ్రీకు భాషలోని క్రొత్త నిబంధన పూర్తి తొలి ప్రతి సుమారు క్రీస్తు శకం నాల్గవ శతాబ్దం నాటిది కాదు వీటిల్లో కిన్ని పుస్తకాల తొలి ప్రతి క్రీ.శ. 125 నాటిది. కోప్టిక్ సిరియా లాటిన్ భాషల్లోనికి చేసిన అనువాదాలు కూడ బైబిలు పండితుల దృష్టిలో ప్రశస్తమైనవే. నేడు మన బైబిళ్లలోని క్రొత్త నిబంధనలో వున్న ఇరవై యేడు పుస్తకాలు తుది రూపంలోనికి రావడానికి సుమారు మూడువందల సంవత్సరాల కాలం పట్టింది.